క్లుప్తంగా

9న సర్వసభ్య సమావేశం

ఇచ్చోడ: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 9న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. సోమవారం ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

బుద్ధుడి బాటలో నడవాలి

ఇంద్రవెల్లి: ప్రతిఒక్కరూ బుద్ధుడి బాటలో నడవాలని భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు దుండే సంతోష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని అశోక బుద్ధ విహార్‌లో కొనసాగుతున్న వర్షవాస్ కార్యక్రమం శుక్రవారం 95వ రోజుకు చేరుకుంది. ముందుగా అంబేడ్కర్, గౌతమ బుద్ధుడి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ నాయకులు ప్రదీప్, గోపినాథ్, దివ్య, అంజలి, సత్యభామ, పంచశీల, జ్ఞాన్‌బాయి పాల్గొన్నారు.

స్వాతంత్య్ర పోరాటంలో వడ్డె ఓబన్న పాత్ర కీలకం

ఇంద్రవెల్లి: స్వాతంత్య్ర పోరాటంలో వడ్డె ఓబన్న పోరాటం కీలకమని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు జల్పేట్ గోవింద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వడ్డెర ఓబన్న వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన యోధుడు అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు దేవ్‌కతే ఎల్లప్ప, జల్పేట్ సంజీవ్, సూర వెంకటి, జల్పేట్ విజయ్, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఇంద్రవెల్లి: గ్రామీణ ప్రజలు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ జాడి కృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని గౌరపూర్‌లో రైతులకు, ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం మారుతున్న సాంకేతిక కాలంలో ప్రతిఒక్కరూ నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఖర్చులు తగ్గించి సేవింగ్ ఖాతాల్లో జమ ఉంచి, అవసరం ఉన్నప్పుడు డ్రా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రమేష్‌రెడ్డి, సర్పంచ్ కోవ పాత్మాబాయి, కోవ రాజేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ


తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో మహిళలకు శుక్రవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు ఐకేపీ సిబ్బందితో కలిసి చీరలు అందజేశారు. కప్పర్లలో సర్పంచ్ సదానంద్, ఎంపీటీసీ సంతోష్ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేందర్ పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని సొనాల, కనుగుట్ట గ్రామంలో శుక్రవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమంలో సొనాల సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, ఉప సర్పంచ్ రామాయి గంగామణి, వార్డు సభ్యులు భోజరాజు, జీవన్, కల్పన, లింగారెడ్డి, కనుగుట్ట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గంగయ్య పాల్గొన్నారు.

ఎస్సీ స్టడీ సర్కిల్‌లో 42 మందికి ఉద్యోగాలు

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ సెంటర్‌లో ఉచిత పోలీస్ శిక్షణ పొందిన వారిలో 42 మంది అభ్యర్థులు పోలీస్ ఉద్యోగాలు సాధించారని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సునీత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 14 మంది సివిల్స్, 12 మంది ఏఆర్, 3 ఫైర్, 9 మంది టీఎస్ఎస్‌పీకి ఎంపిక కావడం జరిగిందన్నారు.

భగీరథ సంపు పనులు పూర్తి చేయాలి



పరిశీలిస్తున్న అధికారులు, జెడ్పీటీసీ

తలమడుగు: మండలంలోని సుంకిడి గ్రామంలో మూడు మండలాలకు నీటి సరఫరాను అందించే మిషన్ భగీరథ సంపు పనులను త్వరగా పూర్తి చేయాలని మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ గోపిచంద్, జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ గేల్లా మహేందర్, వెంకన్న యాదవ్, ప్రకాష్ రావు, లింగన్న, అశోక్, మిషన్ భగీరథ ఏఈ గ్రేడ్ మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మొక్కలు ధ్వంసం

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ మండలం నర్సాపూర్ పంచాయతీ పరిధిలోని పెందూర్‌గూడలో గంజాయి మొక్కలను శుక్రవారం పోలీసులు ధ్వంసం చేశారు. వ్యవసాయ పొలంలో అంతర పంటగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను ధ్వంసం చేసి తగులబెట్టినట్లు సమాచారం.

రోడ్లకు మరమ్మతు కరువు

- బురదమయంగా, గుంతలుగా రహదారులు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న జనం

తాంసి: మండల కేంద్రం నుంచి ఆయా గ్రామాలకు అనుసంధానంగా ఉన్న రోడ్లు అధ్వానంగా మారాయి. వరుసగా కురుస్తున్న వర్షాలతో చిత్తడిగా మారి గుంతలు ఏర్పాడుతున్నాయి. తాంసి, భీంపూర్ మండలాల్లోని పలు గ్రామాలకు అనుసంధానంగా రాకపోకలకు సాగించేందుకు మట్టిరోడ్ల నిర్మాణం చేపట్టారు. ప్రజలు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తారు. కానీ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టిరోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. గుంతలుగా మారిన మట్టిరోడ్లపై వెళ్లాలంటే వాహనదారులు, ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో పూర్తిగా దెబ్బతిన్నాయి. దీనికి తోడు రోడ్ల పక్కన పెరిగిన భారీ చెట్లతో ఇబ్బందులు పడుతున్నారు.

మండలంలో మట్టిరోడ్లు..

తాంసి మండలంలోని వడ్డాడి నుంచి తాంసి మండల కేంద్రం వైపు వెళ్లే రోడ్డు పూర్తిగా బురదమయంగా మారింది. మత్తడివాగు ప్రాజెక్టు దిగువ భాగం నుంచి వడ్డాడి గ్రామం వైపు వెళ్లే రోడ్డు గుంతతమయంగా మారింది. వరదనీరు నిలిచి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మండలంలోని బండల్ నాగాపూర్ నుంచి సావర్గాం వరకు, తాంసి నుంచి పాలోది వరకు ఉన్న రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి.



బురదమయంగా వడ్డాడి రోడ్డు (ఫైల్)

ఇబ్బంది పడుతున్నాం



కప్పర్ల గ్రామం నుంచి మా గ్రామానికి ఉన్న రోడ్డు సరిగా లేదు. మట్టి రోడ్డు మొత్తం గుంతలు పడింది. వర్షపునీరు నిలవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనంపై అతి కష్టం మీదు వెళ్తున్నాం.

– ఆశన్న, గుబిడిపల్లి

మరమ్మతులు చేపట్టాలి



వడ్డాడి నుంచి తాంసి ప్రధాన రోడ్డు వరకు ఉన్న మట్టిరోడ్డు పూర్తిగా దెబ్బతింది. బీటీరోడ్డు పనులు చేపడుతామని అధికారులు చెబుతున్నారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి పనులు చేపట్టలేదు. రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు ప్రమాదకరంగా ఉన్నాయి.

– సిరిగిరి భూమయ్య, వడ్డాడి

భీంపూర్ మండలంలో గొల్లఘాట్ గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. కరంజి(టి) నుంచి రాజుల్‌వాడీ గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదు. కరంజి(టి) నుంచి గుబిడి గ్రామం వరకు, కప్పర్ల నుంచి గుబిడిపల్లి మట్టిరోడ్డు దెబ్బతినడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

'బతుకమ్మ'ను సంతోషంగా జరుపుకోవాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్: మహిళలు బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి, మావల మండల కేంద్రంలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఆదిలాబాద్ రూరల్ ఎంపీపీ గంద్రత్ రమేశ్, మావల సర్పంచ్ దొగ్గలి ప్రమీలా, నల్ల రాజేశ్వర్, భూమన్న, కనక రమణ, సేవ్వా జగదీష్, పరమేశ్వర్, ఏవన్ పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతికి కృషి

ఆదిలాబాద్‌రూరల్: అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని కైలాస్‌నగర్ గల అశోక బుద్ధ వీహార్ ఆవరణలో నిర్మించనున్న ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడరు భీంరావ్ వాగ్మారే, జనరల్ సెక్రెటరీ దాదా సాహెబ్ జబడే, ఉద్దవ్ సూర్యవంశీ, అంబాజీ పవర్, గంగారెడ్డి, స్వరూపరాణి పాల్గొన్నారు.

జైనథ్: రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అధికారులు, నాయకులతో కలిసి రూ.3.50 కోట్లతో నిర్మించనున్న మినీస్టేడియం నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం యువకులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, దుమాల దేవన్న, ఎంపీడీవో గజానన్ రావ్, డీటీ రాజేశ్వరి పాల్గొన్నారు.



బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మినీ స్టేడియం ఏర్పాటు చేస్తాం

బేల: రూ.5కోట్ల వ్యయంతో మండలంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన మరాఠ సంక్షేమ భవనాన్ని ప్రారంభించారు. స్థానిక గణేష్ గార్డెన్‌లో యువతకు క్రీడా పరికరాల కిట్లు పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, ఎంపీడీవో మహేందర్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఠాక్రే గంభీర్, మధుకర్, సతీష్ పవార్, మినక సుధాంరెడ్డి, తన్వీర్‌ఖాన్, ప్రమోద్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా ముందుకు..

ఆదిలాబాద్‌టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తుందని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 77 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 10 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం దస్నాపూర్ కాలనీలో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు అజయ్, బండారీ సతీష్, సలీమ్, అశోక్ స్వామి, ప్రణయ్, భరత్, భూమన్న, ధమ్మపాల్, గణేష్, విష్ణు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మహిళలకు ప్రభుత్వ కానుక

కైలాస్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కానుకలను అందజేస్తోందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని శాంతినగర్‌లో మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించారు.



చెక్కు అందజేస్తున్న జోగు ప్రేమేందర్

కై లాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని దస్నాపూర్ రామకృష్ణ కాలనీ, బెల్లూరి, భుక్తాపూర్, కేఆర్‌కే కాలనీలో రోడ్డు నిర్మాణం, డ్రెయినేజీ పనులకు శుక్రవారం భూమిపూజ చేశారు.

అంగన్‌వాడీల సంబురాలు



విజయోత్సవ సభలో అంగన్‌వాడీలు

ఎదులాపురం: అంగన్‌వాడీల పోరాటాలకు అంతిమంగా విజయం లభించింది. కార్మిక సంఘాల నాయకులతో మంత్రులు జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. దీంతో అంగన్‌వాడీలు శుక్రవారం భుక్తాపూర్‌లోని సీపీఐ కార్యాలయంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ అంగన్‌వాడీలతో కలిసి కేక్ కట్‌చేశారు. సమ్మె కాలంలో అధికారులు బెదిరింపులకు పాల్పడినప్పటికీ అంగన్‌వాడీలు ప్రదర్శించిన ధైర్య, సహసాలకు విప్లవాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సిర్రదేవేందర్, గాజంగుల రాజు, మెస్రం భాస్కర్, చంద్రకళ, చారుశీల, వజ్రమాల, ఆనంద, రుక్మిణి, సుశీల పాల్గొన్నారు.

భూమిపూజ

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చౌరస్తా నుంచి గాంధీ పార్క్ చుట్టూ నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ శుక్రవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. కౌన్సిలర్ రాము, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, సంజయ్, మహేందర్ రెడ్డి, వసంత్ రెడ్డి, విపిన్, గంగారెడ్డి పాల్గొన్నారు.

వారోత్సవాలు జరుపుకోవాలి

ఆదిలాబాద్‌రూరల్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈనెల 10 నుంచి 17 వరకు మాలీ సంఘం జెండా పండుగ వారోత్సవాలు జరుపుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పూలే గెస్ట్‌హౌస్‌లో మాట్లాడారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబడిని మాలీ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. కార్యక్రమంలో సుభాష్ శేండే, అంబాదాస్ శేండే, మురళీధర్ నాగోషే, విజయ్ వాడగురే, గజానన్ చౌదరి, కల్పన పెట్కులే పాల్గొన్నారు.

పాఠశాలలకు డిజిటల్ బోర్డులు

తాంసి: మండలంలోని తాంసి, కప్పర్ల, పొన్నారి, గోట్కూరి, కేజీబీవీతో పాటు భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి, కరంజి(టి) పాఠశాలకు ప్రభుత్వం డిజిటల్ బోర్డులను అందించింది. శుక్రవారం మండల ఇన్‌చార్జ్ ఎంఈవో శ్రీకాంత్ హెచ్‌ఎంలకు డిజిటల్ బోర్డులను అందజేశారు.

ఆసుపత్రిని వంద పడకలకు పెంచడంపై హర్షం

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఆసుపత్రిని వంద పడకలకు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని ఉట్నూర్ ఎంపీపీ జైవంత్‌రావు అన్నారు. శుక్రవారం ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. ఆసుపత్రిని వంద పడకలకు పెంచడంతో పాటు ఇతర అభివృద్ధి పనులకు 13.70 కోట్లు మంజూరు చేయడం హర్షించదగిన విషయమని అన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాలాజీ, కందుకూరి రమేశ్, మర్సుకోల తిరుపతి పాల్గొన్నారు.

సంక్షిప్తం..

సన్మానం

బోథ్: మండలంలోని సొనాల గ్రామానికి చెందిన గాజుల పోతన్న ఎస్సీ సంక్షేమ అధికారిగా ఉద్యోగ విరమణ పొందారు. కాగా జిల్లా దళిత అభివృద్ధి శాఖ అధికారిణి సునీతతో పాటు సిబ్బంది ఆయనను శుక్రవారం సన్మానించారు.

తాంసి: అంగన్‌వాడీల సమ్మెను విజయవంతంగా చేపట్టినందుకు భీంపూర్ మండల కేంద్రంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మను శుక్రవారం ఘనంగా సన్మానించారు. సుజాత, సునీత, మీరాబాయి, గంగమ్మ ఉన్నారు.

నేటి నుంచి శ్రీమద్ భాగవత్ కథ

బోథ్: మండలంలోని సొనాలలో చందా కాటన్ ఇండస్ట్రీస్‌లో శనివారం నుంచి శ్రీ దక్షిత్ మహరాజ్‌చే శ్రీమద్ భాగవత్ కథ చెప్పనున్నట్లు నిర్వాహకులు చౌహన్ కైలాస్‌సింగ్ శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 1 గంటల నుంచి 5 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈనెల 13 వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాస్

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా అచ్చి శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా ఉన్న జగ్‌రాం అంతర్వేది నుంచి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం శ్రీనివాస్ ఇదే కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

కుక్కర్ల పంపిణీ

కైలాస్‌నగర్: కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాస రెడ్డి తన కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రెషర్ కుక్కర్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం పట్టణంలోని శాంతినగర్, పంజేషాగల్లీ, ఆదిత్య నగర్, రాంనగర్ కాలనీల్లో పర్యటించిన శ్రీనివాస రెడ్డి దంపతులు మహిళలకు కుక్కర్లు పంపిణీ చేశారు.

ప్రత్యేక పూజలు

బోథ్: మండలంలోని పొచ్చెర గ్రామంలో ఎంపీపీ తుల శ్రీనివాస్ గణనాథులకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలపై గణనాథుల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఆయన వెంట సర్పంచులు సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, మర్లపెల్లి సర్పంచ్ దేవేందర్, జుగాదిరావ్, మహిపాల్ ఉన్నారు.

ఎంపీపీని కలిసిన గ్రామస్తులు

బోథ్: మండలంలోని చింతలబోరి గ్రామస్తులు శుక్రవారం ఎంపీపీ తుల శ్రీనివాస్‌ను ఎంపీడీవో కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పలు సమస్యలను విన్నవించారు. ఇందులో శ్రీధర్ రెడ్డి, కదం ప్రశాంత్, విజయ్ కుమార్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ఆదిలాబాద్: జైనథ్‌కు చెందిన సచిన్ అనే వ్యక్తి ఆదిలాబాద్ డిపోకు చెందిన బస్సులో శుక్రవారం సెల్‌ఫోన్ పోగొట్టుకోగా.. బస్సు కండెక్టర్, డ్రైవర్లు సెల్‌ఫోన్‌ను డిపో మేనేజర్ కల్పనకు అందించారు. అనంతరం ఆమె వివరాలను తెలుసుకుని సచిన్‌ను డిపోకు పిలిపించి అతడికి అప్పగించారు.

పత్తి పంట పరిశీలన

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని పిప్పల్‌ధరి గ్రామానికి చెందిన బాపురావ్ అనే రైతు పత్తి ఆకులు ఎండుముఖం పట్టడంతో మండల వ్యవసాయాధికారి అష్రఫ్ శుక్రవారం పత్తిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఎక్కువ మోతాదులో పురుగుల మందు పిచికారీ చేయడంతోనే ఆకులు ఎండుముఖం పట్టాయన్నారు. ఆయన వెంట రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కిష్టయ్య, ఏఈవో శివచరణ్, రైతులు ఉన్నారు.

'అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యం'



ప్రజలతో మాట్లాడుతున్న నాయకులు

నేరడిగొండ: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యమని కాంగ్రెస్ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంరం కోటేష్ అన్నారు. మండలంలోని దేవుల్‌నాయక్‌తండా గ్రామంలో ఏఐసీసీ సభ్యుడు నరేష్ జాదవ్‌తో కలిసి శుక్రవారం పర్యటించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు దూరమవుతున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు జాదవ్ వసంత్ నాయక్, ఎరడ్ల చంద్రశేఖర్, కరుణాకర్, రాథోడ్ గణేశ్, పవర్ రాజు, కోట్నాక్ గణేష్, తిరుపతి, అశోక్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తాంసి: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తాంసి వైద్యాధికారి శ్రావ్య అన్నారు. శుక్రవారం డ్రై డేలో భాగంగా వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉండడం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. సర్పంచ్ కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నగేశ్, ఏఎన్ఎం లక్ష్మి, ఆశ కార్యకర్తలు పద్మ, ప్రభావతి, రమ పాల్గొన్నారు.

ఇచ్చోడ: డెంగ్యూపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ కాలనీలో నమోదైన డెంగ్యూ బాధితులను కలిసి మాట్లాడారు. కాలనీవాసులకు డెంగ్యూపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆయన వెంట హెల్త్ అసిస్టెంట్లు ఉత్తంసింగ్, రాథోడ్ కైలాస్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి శ్రావ్య

సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో

ఇచ్చోడ: ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆశ వర్కర్ల సంఘం నాయకులు కొత్తురి లక్ష్మి, లలితలు డిమాండ్ చేశారు. శుక్రవారం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. గత 12 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆశ వర్కర్లకు రూ. 18 వేల వేతనం, ఆరోగ్య బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గంగామణి, అన్నపూర్ణ, మంగుబాయి, సునీత, గిరిజ, సురేఖ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని సీఐటీయూ ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు కాంతాబాయి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. నెలకు రూ. 18 వేలు వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు కనక తులసిబాయి, సుమిత్ర, ఊర్మిళ, రుకాలి, సువర్ణ, అనసూయ, సునీత, గోదావరి, సోను పాల్గొన్నారు.



ఇచ్చోడలో రాస్తారోకో చేస్తున్న ఆశవర్కర్లు

గుడిహత్నూర్: డిమాండ్లు నెరవేర్చాలని గత కొన్ని రోజుల నుంచి సమ్మె సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆశవర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం నుంచి ర్యాలీగా వచ్చి బస్టాండ్ వద్ద ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో శ్రీలత, వాఘ్మారే పుష్ప, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడి.. వంటావార్పు చేసి

కైలాస్‌నగర్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు చేపట్టిన సమ్మె 18వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా శుక్రవారం బతుకమ్మ ఆడి.. వంటావార్పు చేసి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ముడుపు నళినిరెడ్డి వీరి సమ్మెకు తెలిపి మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యహరించడం సరికాదన్నారు. కొత్త మెనూ ప్రకారం కార్మికులకు నెలకు రూ.26వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాములు, లక్ష్మి, వనిత, మున్ని బేగం తదితరులు పాల్గొన్నారు.

– మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం 9వ రోజుకు చేరింది. కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. 11 నెలలుగా బిల్లులు చెల్లించకుండా, వేతనాలు ఇవ్వకుండా ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుండటం సరి కాదన్నారు. నాయకులు స్వామి, లక్ష్మి, సుమన్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: సమస్యలు సత్వరమే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మెకు బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. మండల అధ్యక్షుడు సోనయ్య హీరాసింగ్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 10 వేలు, గుర్తింపు కార్డులు అందించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సాబ్లే సంతోష్ సింగ్, సోలంకి ప్రశాంత్, మాధవ్ రావ్ ఆమ్టే, జాదవ్ పరశురాం, తీగల నవీన్, గంధం నవీన్ పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

తాంసి: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు సమస్యలు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం జీవో నంబర్ 8 అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో కార్మికులు లక్ష్మి, అంబుబాయి, ప్రేమల, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

బేల: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని జిల్లా సీఐటీయూ కార్యదర్శి లింగాల చిన్నన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. నాయకులు రేఖ, సంగీత, లక్ష్మి, కిష్టమ్మ పాల్గొన్నారు.

అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

నేరడిగొండ: బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తర్లం గ్రామంలో అంబేద్కర్ నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కోసం రూ.2 లక్షల ప్రొసీడింగ్ కాపీని శుక్రవారం సర్పంచ్ విశాల్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అనిల్‌జాదవ్‌ను గెలిపించండి

తలమడుగు: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్‌ను గెలిపించాలని ఆదిలాబాద్ జోగు రామన్న అన్నారు. శుక్రవారం మండలంలోని అర్లి(కె) గ్రామంలో ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహించారు. యువకులు, మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనిల్‌జాదవ్, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, లోక భూమారెడ్డి, మండల కన్వీనర్ తోట వెంకటేశ్, వసంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు,



ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న అనిల్ జాదవ్

పోస్టర్ ఆవిష్కరణ

సిరికొండ: హైదారాబాద్‌లో నిర్వహించే ఆదివారం నిర్వహించే ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు కులస్తులు తరలిరావాలని మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలెందర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఓరగంటి పెంటన్న చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఎగ్గిడి మాల్లారెడ్డి, అమోల్, సంతోష్, మహేష్, ఇస్తారి పాల్గొన్నారు.

యదువంశ యువగళం..

యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే యదువంశ యువగళం వార్షికోత్సవానికి యాదవ కులస్తులు తరలిరావాలని నాయకులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గోర్ల రాజన్న, కత్తెర్ల వెంకటేశ్, ఆవుల రవి, అంజన్న, బత్తిని రాములు, వేల్పుల దత్తు, కాల్వ దత్తు, జక్కుల నర్సయ్య పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ కులస్తులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఆదిలాబాద్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆదిలాబాద్ : కె.రమేష్ - 8019715058
బోథ్ : ఖాజా మొయినోద్దీన్ - 7997958184
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899